అరవై ఏండ్ల అణచివేతను
ఎదిరించిన ధీరుడు
సబ్బండ వర్గాల కలను
సాకారం చేసిన వీరుడు

కామారెడ్డి గడ్డపై అడుగుపెట్టిన
తెలంగాణ శూరుడు
సకల జనులు విజయ తిలకం
దిద్దినంక కేసీఆర్‌కు అడ్డెవడు

-సంపత్ గడ్డం

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

- పోవాలంటేనే భయం
- ఏ రోగమైనా నయం




జనం అవసరాలకు తగ్గట్టు దవాఖానల ఏర్పాటు అన్నది పాత పాలకుల డిక్షనరీలోనే లేదు. ఒకప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వెళ్లాలంటేనే రోగులు భయపడేవారు. బెల్లంపల్లి నియోజకవర్గం ప్రజలు సహా పక్కనే ఉన్న రెబ్బెన, తిర్యాణి మండలాల నుంచి వచ్చే వందల మందికి ఈ ఆసుపత్రే దిక్కు. కానీ ఉన్నది కేవలం 30 పడకలే. దీంతో మిగతా పేషెంట్లకే కాదు, ప్రసవాల్లాంటి వాటికి బెడ్లు సరిపోని పరిస్థితి అక్కడ.




ప్రజారోగ్యానికి పెద్దపీట వేసే బీఆర్‌ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్లంపల్లి 30 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థానంలో 100 పడకల ఏరియా ఆసుపత్రి వచ్చింది. రూ.16 కోట్లతో అత్యాధునిక వసతులు కల్పించారు. గైనిక్, రేడియాలజీ, డెంటల్, ఆయుర్వేదంతో పాటు పీడియాట్రిక్, సర్జన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. డయాలసిస్ సెంటర్ కూడా ప్రారంభమైంది. ఆపరేషన్ థియేటర్ల సంఖ్యనూ పెంచారు. ఇప్పుడు జనం ధైర్యంగా వైద్యం చేయించుకుంటున్నారు.

ఫన్‌టాస్టిక్

## కాంగ్రెస్‌కు పట్టిన శకుని!

'మహాభారతంలో లేని పాత్ర లేదంటారు. వెయ్యి పాత్రలు ఉన్నాయట. ఒక్కో పాత్ర మన స్తత్వం ఒక్కో రకంగా ఉంటుంది కదా?'

'అవును... నాకైతే శకుని కళ్ల ముందు కనిపిస్తున్నట్టుగా ఉంది'

'ఎవరిని చూస్తే?'

'ఇంకెవరిని... హస్తం పొట్టయ్యను చూస్తే ...'

'ఆయన భస్మాసురుడి టైప్ అనుకుంటానే. కాదా.. '

'భస్మాసురుడు తన నెత్తిమీద తానే చేయి పెట్టుకొని భస్మం అయ్యాడు. కానీ, ఈయన తన తలమీద తాను చెయ్యి పెట్టుకొని భస్మం కాలేదు. తనను దగ్గరకు తీసిన సైకిల్‌ను భస్మం చేశాడు. ఇప్పుడు చెయ్యిని భస్మం చేసే పనిలో ఉన్నాడు. కాబట్టి భస్మాసురుడితో పోలిక లేదు.'

'ఎవరో చెబితే విన్నాను. మహాభారతంలో అన్నిరకాల పాత్రలు ఉన్నాయి, బాబును పోలిన పాత్ర లేదు అని...'

'అవును బాబును పోలిన పాత్ర లేదు. కానీ, బాబు శిష్యుడిని పోలిన పాత్ర ఉంది. అదే శకుని...'



'తెలుసు. శకుని అంటే ధూళిపాళే కదా? ఆయన పొట్టిగా ఉండేవాడా?'

'ముందు ఆ నెట్ మూసెయ్. శకుని ఎవరో నీకు తెలియదు. నెట్లో వెతికితే ధూళిపాళనే చూపుతుంది. అయినా ఇక్కడ నేను పోల్చి చెబుతున్నది మానసికమైన కురచదనం గురించి'

'అర్థం అయ్యేట్టు చెప్పు?'

'కౌరవులను సర్వనాశనం చేయాలని శకుని ఆశయం. అతనికా... అంత శక్తి లేదు. మరేం చేయాలి. అందుకే, మంచి కోరుతున్నట్టు వాళ్ల వెంటే ఉండి, నాశనం చేయడం సులభం అనుకున్నాడు. తన వ్యూహంలో విజయం సాధించాడు కూడా. అదే దారిలో ఇప్పుడు పొట్టయ్య. మొదట సైకిల్ తుక్కు తుక్కు అయింది. హస్తాన్ని అదే దారి పట్టించాలని ప్రయత్నం. అందుకే నిత్యం... పిండాలు, తొక్కడాలు, చంపడాల్లాంటి వినాశనకరమైన మాటలే మాట్లాడుతున్నాడు.'

'దీనితో ఏమవుతుంది?'

'సామాన్య ప్రజలు పెంటపాటి పుల్లారావులా నిత్యం టీవీలో కూర్చొని అన్నింటిపై తమ అభిప్రాయాలు చెప్పరు. ఎన్నికల్లో గుద్ది చూపిస్తారు. బూతులకు ఓటుతో సమాధానం చెబుతారు'

'శకునిలా హస్తాన్ని నాశనం చేస్తే ఏమొస్తుంది?'

'ఏమో... సైకిల్‌లానే హస్తాన్ని కూడా తుక్కు తుక్కు చేసి ఇంట్లో నుంచి బయటపడి, హస్తంలో రెండు చేతులా సంపాదించిన దానితో సొంత పార్టీ ఆలోచన కావచ్చు'

'పిండాల మాటల్లో అంత ప్లాన్ ఉందా?'

'దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్‌ను రద్దు చేయాలి... అని మహాత్మా గాంధీ కోరారు. అప్పటి నేతలు ఆయన మాట వినలేదు. కానీ, ప్రస్తుతం పిండారీలు అదే పనిలో ఉన్నట్టు అనిపిస్తున్నది.'

■ మురళి


# కాంగ్రెస్‌ది అట్టర్‌ఫ్లాప్ షో

### తెలంగాణలో ఆ పార్టీ మునిగిపోతున్న నావ • 53 స్థానాల్లో చేతిగుర్తును మరిచిపోయిన ఓటర్లు

### గత 30 ఏండ్లలో ఎన్నడూ 50 స్థానాలు గెలువలే

### వాపు చూసి బలం అనుకుంటున్న ఆ పార్టీ నేతలు

**తెలంగాణలో అధికారంలోకి వచ్చేసినట్టేనని కాంగ్రెస్ నేతలు కలలు కంటున్నారు. ముఖ్యమంత్రి సీటు నాదంటే.. నాదంటూ పది మంది దాకా పోటీలు పడుతున్నారు. కొందరైతే ప్రమాణ స్వీకారానికి డేట్లు కూడా ప్రకటిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీకి కృత్రిమంగా బలం పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఇవి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు నేతల ప్రకటనలకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. గత కొన్ని ఎన్నికలలో ఆ పార్టీ పరిస్థితిని విశ్లేషిస్తే కాంగ్రెస్‌నేతల ప్రకటనల్లోని డొల్లతనం అర్థమవుతుంది. తెలంగాణలోని అనేక నియోజకవర్గాల్లో హస్తం.. గతం అయిపోయింది.**




తెలంగాణలో ఈసారి అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నేతలు బీరాలు పలుకుతున్నారు. కానీ, గత 20 – 30 ఏండ్లలో తెలంగాణలో ఆ పార్టీ ప్రభావాన్ని గమనిస్తే.. ఆ పార్టీ మునిగిపోతున్న నావగా కనిపిస్తున్నది. చాలా నియోజకవర్గాల్లో ఆ పార్టీ క్రమంగా పట్టు కోల్పోతూ కేవలం నామమాత్రంగా మారింది. రాష్ట్రంలోని 40కి పైగా నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు గత కొన్ని ఎన్నికల్లో చేదు ఫలితాలే మిగిలాయి. దీంతో ఆయా నియోజకవర్గాల్లో హస్తం క్యాడర్ చెల్లాచెదురైంది.


### 2004 తర్వాత కాంగ్రెస్ గెలువని అసెంబ్లీ సెగ్మెంట్లు

2004లో అప్పటి టీఆర్‌ఎస్, సీపీఐ, సీపీఎంతో పొత్తు పెట్టుకొని ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం, మూడు పార్టీల బలం తోడు కావడంతో కాంగ్రెస్ పార్టీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతంలో 48 స్థానాల్లో గెలిచింది. వీటిల్లో సిర్పూర్, చెన్నూర్, ఆదిలాబాద్, నిర్మల్, జుక్కల్, బాన్సువాడ, కామారెడ్డి, బాల్కొండ, కరీంనగర్, మలక్‌పేట, కొడంగల్, అచ్చంపేట, తుంగతుర్తి, సత్తుపల్లి నియోజకవర్గాల్లో 2004 తర్వాత ఎన్నడూ విజయం సాధించలేదు.

### ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నడూ 50 సీట్లు గెలువలే..

**అధికారం మాదే అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే, గత 30 ఏండ్లలో జరిగిన ఫలితాలు చూస్తే ఆ పార్టీకి తెలంగాణలో ఎన్నడూ పెద్దగా సీన్ లేదని అర్థమవుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు కూడా తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో కాంగ్రెస్‌కు ఏనాడూ 50 సీట్లు రాలేదు. దీనిని బట్టి తెలంగాణలో ఆ పార్టీ బలం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.**

### 1994 నుంచి తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిన సీట్ల సంఖ్య




... ✍ మజ్జిగపు శ్రీనివాస్‌రెడ్డి, మ్యాకం రవికుమార్

### కాంగ్రెస్ బోణీ చేయని సెగ్మెంట్లు..

1967లో చార్మినార్, 1978లో చాంద్రాయణగుట్ట నియోజకవర్గాలు ఏర్పడగా ఇంతవరకు ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలువలేదు. 2008లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పటి నుంచి 2009, 2014, 2018లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ మూడు ఎన్నికల్లోనూ బెల్లంపల్లి, మంచిర్యాల, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, కోరుట్ల, ధర్మపురి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, రాజేంద్రనగర్, దేవరకద్ర, పాలకుర్తి, వరంగల్ వెస్ట్, వైరా, రామగుండం, వేములవాడ, మలక్‌పేట, నాంపల్లి, బహదూర్‌పురా, నారాయణపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి కూడా గెలువలేదు. వీటిల్లోని కొన్ని స్థానాలకు గత 15 ఏండ్లలో జరిగిన ఉప ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఓడిపోయింది. దీంతో ఈ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ దాదాపుగా ఖాళీ అయ్యింది.

| నియోజకవర్గం | చివరిసారిగా కాంగ్రెస్ గెలిచిన ఎన్నిక |
|---|---|
| యాకుత్‌పురా | 1962 |
| నర్సంపేట | 1967 |
| హుజూరాబాద్ | 1978 |
| కార్వాన్ | 1978 |
| సిద్దిపేట | 1983 |
| భువనగిరి | 1983 |
| బోధ్ | 1983 |
| ఇబ్రహీంపట్నం | 1983 |
| మహబూబ్‌నగర్ | 1989 |
| నాగర్‌కర్నూల్ | 1989 |
| అంబర్‌పేట | 1989 |
| మెదక్ | 1989 |
| ఖానాపూర్ | 1989 |
| పెద్దపల్లి | 1989 |
| ఆర్మూర్ | 1999 |
| చొప్పదండి | 1999 |
| సిరిసిల్ల | 1999 |

ద లీడర్..



### పీఏసీఎస్ చైర్మన్‌గా ప్రస్థానం...

**పోచారం** శ్రీనివాస రెడ్డిది సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం. రైతు కుటుంబంలో జన్మించారు. తండ్రి బాటలోనే వ్యవసాయం చేస్తూనే చదువుకున్నారు. వ్యవసాయంపై అనుభవం ఉన్న ఆయన రైతు సమస్యలపై గళమెత్తారు. 1976లో రాజకీయ అరంగేట్రం చేశారు. ఏడాది కాలంలోనే మంచి పేరు తెచ్చుకున్నారు. బాన్సువాడ మండలం దేశాయిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1984లో ఎన్టీ రామారావుపై ఉన్న అభిమానంతో టీడీపీలో చేరారు. 1987లో ఎన్టీఆర్ ఆశీస్సులతో నిజామాబాద్ డీసీసీబీ చైర్మన్ పదవిని చేపట్టారు. తర్వాత టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 1994లో బాన్సువాడ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది గృహ నిర్మాణ శాఖ మంత్రిగా, 1999లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి భూగర్భ గనుల శాఖ మంత్రిగా పనిచేశారు. 2000లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఉద్యమం ఉధృతంగా సాగుతున్న క్రమంలో కేసీఆర్ నాయకత్వంలో పని చేసేందుకు ఎమ్మెల్యే పదవికి, టీడీపీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఉద్యమించారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచి తొలి వ్యవసాయ శాఖ మంత్రిగా, 2018లో ఎమ్మెల్యేగా గెలుపొంది తెలంగాణ రెండవ శాసనసభాపతిగా ప్రస్తుతం పని చేస్తున్నారు.

# నిరంతర ప్రజా సేవకుడు

### ఊరు పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న నాయకుడు

- లక్ష్మీపుత్రుడిగా పిలుచుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు
- రైతు రూపానికి నిలువెత్తు నిదర్శనం పోచారం శ్రీనివాస రెడ్డి

**ప్రజా సేవంటే పరితపిస్తారు ఆయన.. 74 ఏండ్ల వయస్సులోనూ యువకుడిలా పనిచేస్తున్నారు. ప్రజల కష్టాలు, కన్నీళ్లు తుడుస్తున్నారు. ప్రజాసేవలో తరిస్తూ రేయింబవళ్లు కష్టపడుతున్నారు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న మహానాయకుడు. గ్రామం పేరునే ఇంటిపేరుగా ప్రాచుర్యం పొందారు. పంచెకట్టు, మెడలో కండువాతో అచ్చం రైతులా కనిపిస్తారు. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాల అమలు కోసం క్రియాశీలకంగా వ్యవహరించారు. ఉద్యమ సారథి, సీఎం కేసీఆర్ నోటితో లక్ష్మీపుత్రుడు అనిపించుకున్న నాయకుడు పోచారం శ్రీనివాస రెడ్డి.**

సభాపతికి శ్రీనివాసరెడ్డి అని తల్లిదండ్రులు నామకరణం చేశారు. కానీ లక్ష్మీపుత్రుడంటూ సీఎం కేసీఆర్ పేరుపెట్టారు. గులాబీ దళపతికి అత్యంత ప్రీతిపాత్రుడు. తొలి ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి, రెండోసారి శాసనసభాపతి పదవిని చేపట్టారు. నీటి తీరువా పన్నుల రద్దు, రైతు బంధు, రైతుబీమా వంటి పథకాలన్నీ ఆయన మంత్రిగా ఉన్నప్పుడే అమల్లోకి రావడం కారణంగా పోచారం కాస్త సీఎం దృష్టిలో లక్ష్మీపుత్రుడయ్యారు. రైతుబిడ్డగా రాజకీయాల్లో కింది స్థాయి నుంచి ఎదిగిన వ్యక్తిగా పోచారం శ్రీనివాసరెడ్డి పనితీరును చూసిన ముఖ్యమంత్రే ఈ పేరును పెట్టారు.

### 10వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ..

సభాపతి శ్రీనివాసరెడ్డి ఇంటిపేరు పోచారం కాదు. అది ఆయన గ్రామం పేరు. వీరి ఇంటి పేరు పరిగె. రాజకీయాల్లోకి రాకముందు పరిగె శ్రీనివాసరెడ్డిగా పిలువబడిన వ్యక్తి ఇప్పుడు ఊరు పేరునే ఇంటిపేరుతో పోచారం శ్రీనివాసరెడ్డిగా అందరికీ సుపరిచితమయ్యారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవ్వరితోనూ సాధ్యం కాని విధంగా బాన్సువాడ నియోజకవర్గంలో 11వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించి, 10వేల ఇండ్లను కట్టించి పంపిణీ చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న శ్రీనివాసరెడ్డి తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.

